
హైదరాబాద్ వార్త





వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఫీవర్ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేస్తున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

## ఫీవర్ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేసిన కిషన్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబరు 25 ప్రభాతవార్త : మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా సోమవారం ఫీవర్ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ జరిగింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు, మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్, నల్లకుంట కార్పొరేటర్ ఎన్.అమృత, బిజెపి అంబర్‌పేట నియోజకవర్గం కన్వీనర్ శ్యామ్‌రాజ్, బిజెపి సీనియర్ నాయకులు మధుసూదన్‌యాదవ్, మహేష్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మహానేత అటల్ బిహారీ వాజ్‌పేయి మనకు స్ఫూర్తిదాత..ఆ మహనీయుడి స్ఫూర్తితో ఆయన అడుగు జాడల్లో ముందుకెళ్తూ నరేంద్ర మోడీ సుపరిపాలనను అందిస్తున్నారని చెప్పారు.

# ఏసయ్యా.. నీవే ధ్యాసయ్యా

- భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు
- చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు
- నగరంలో అధ్యాత్మిక సందడి



మరియ తనయుడు.. మధుర హృదయుడు.. కరుణామయుడి స్తోత్రాలతో నగరం పులకించింది. క్రిస్మస్ సందర్భంగా అధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. ఏసుక్రీస్తును స్తుతిస్తూ ప్రత్యేక ప్రార్థనలతో భక్తిభావం పరిఢవిల్లింది. సోమవారం గ్రేటర్ వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు అన్ని చోట్లా పండగ వాతావరణం నెలకొంది. చర్చిలలో క్రైస్తవులు పెద్ద ఎత్తున ప్రార్థనలు చేశారు. గ్రేటర్ పరిధిలోని కల్వరి టెంపుల్, మెథడిస్ట్, సెయింట్ మేరీ, సెయింట్ జోసెఫ్ తదితర చర్చిల్లో క్రైస్తవులు దైవ ప్రార్థనలు చేశారు. పలుచోట్ల క్రీస్తు జనన ఘట్టాలను అద్భుతంగా ప్రదర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల్లో మునిగితేలారు. జీసస్ బోధనలు, ఆయన చూపిన దారి సర్వ మానవాళికి అనుసరణీయమని కొనియాడారు.

(ప్రభాతవార్త- హైదరాబాద్)



శాంతి, సౌభ్రాతృత్వాలతో జీవనం కొనసాగించాలనే క్రీస్తు వచనలను కీర్తించారు. అబిడ్స్ సెయింట్ జోసెఫ్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుసుకున్నారు. సికింద్రాబాద్‌లోని సెయింట్ మేరీస్ చర్చి వద్ద యువతులు సందడి చేశారు.ప్రార్థనల అనంతరం పరస్పరం క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.



# సన్‌బర్న్ షో వివాదం

- పోలీసుల అనుమతి రాకముందే న్యూ ఇయర్ ఈవెంట్ కోసం టికెట్ల విక్రయం
- సన్‌బర్న్ ఈవెంట్ ఆర్గనైజర్ మీద కేసు నమోదు చేసిన సైబరాబాద్ పోలీసులు




సన్‌బర్న్ షో కోసం ఆన్‌లైన్‌లో విక్రయానికి ఉంచిన టిక్కెట్లు

గచ్చిబౌలి, డిసెంబరు 25 ప్రభాతవార్త : హైదరాబాద్‌లో సన్‌బర్న్ సంస్థ ఎప్పుడు ఈవెంట్ ఆర్గనైజ్ చేసినా, షో కంటే ముందే వివాదాలు చుట్టుముడుతుంటాయి. గతంలో నగరంలో ఏర్పాటు చేసిన సన్‌బర్న్ షోల వద్ద తుపాకీ కలకలం, డ్రగ్స్ వినియోగం వంటి ఆరోపణలతో సన్‌బర్న్ షోలు విమర్శలను ఎదుర్కొన్నాయి. గత సంవత్సరం నిర్వహించిన సన్‌బర్న్ షోను నాటి ప్రభుత్వం భారీ పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించడం విశేషం. తాజాగా కొత్త సంవత్సర వేడుకల కోసం సన్‌బర్న్ నిర్వాహకుల అత్యుత్సాహం కేసులకు దారి తీసింది. సన్‌బర్న్ ఈవెంట్ నిర్వాహకులతో పాటు టిక్కెట్లు విక్రయించిన బుక్‌మైషోను సైతం ఇబ్బందుల్లో నెట్టింది. న్యూ ఇయర్ వేడుకల కోసం సన్‌బర్న్ సంస్థ హైదరాబాద్‌లో ఈవెంట్ ఆర్గనైజ్ చేసేందుకు ప్రయత్నించారు. ఓవైపు పోలీసు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవడమే ఆలస్యం, అనుమతి రాకముందే ఆన్‌లైన్‌లో టిక్కెట్లు విక్రయించారు. ఈ విషయమై పిర్యాదు అందుకున్న సైబరాబాద్ పోలీసులు సన్‌బర్న్ ఈవెంట్ ఆర్గనైజర్ మీద కేసు నమోదు చేయడంతో పాటు టిక్కెట్లు విక్రయించిన బుక్‌మై షో సంస్థకు నోటీసులు జారీ చేశారు. సన్‌బర్న్ షోకు ఇప్పటి వరకు పోలీసుల నుంచి ఎటువంటి అనుమతి ఇవ్వలేదని తేల్చి చెప్పారు. ఈ మేరకు మాదాపూర్ డిసిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాదాపూర్ అడిషనల్ డిసిపి ఎన్.నర్సింహారెడ్డి వివరాలు వెల్లడించారు.

సైబరాబాద్ కమీషనరేట్‌లోని మాదాపూర్ జోన్ పరిధిలో సన్‌బర్న్ న్యూ ఇయర్ ఈవెంట్ కోసం సన్‌బర్న్ మ్యూజికల్ నైట్ పేరిట నిర్వాహకులు పోలీసులకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. కాగా ఈ ఈవెంట్‌కు సంబంధించిన దరఖాస్తు పోలీసుల పరిశీలనలో ఉండగానే నిర్వాహకులు టిక్కెట్లు విక్రయించడం ప్రారంభించారని మాదాపూర్ పోలీసులకు పిర్యాదు అందిందన్నారు. దీనిపై ప్రాథమిక విచారణ చేపట్టిన పోలీసులకు సన్‌బర్న్ నిర్వాహకులు బుక్‌మై షో ఆన్‌లైన్ యాప్‌లో షోకు సంబంధించిన టిక్కెట్లను విక్రయించినట్లు తేలిందన్నారు. పోలీసుల అనుమతి లేకుండానే ఆన్‌లైన్‌లో ఈవెంట్ కోసం రూ.1499 నుంచి 4,999 వరకు డబ్బు వసూలు చేసి టిక్కెట్లు విక్రయించినట్లు గుర్తించారు. దీంతో సన్‌బర్న్ ఈవెంట్ ఆర్గనైజర్ సుమన్ మీద చీటింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. టిక్కెట్లు విక్రయించిన బుక్ మై షో నోడల్ ఆఫీసర్, ఎండీలకు నోటీసులు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఈవెంట్ ఆర్గనైజ్ కోసం రాయల్టీ చెల్లించిన సన్‌బర్న్ ఈవెంట్ ఆర్గనైజర్ సుమన్ సన్‌బర్న్ మ్యూజికల్ నైట్ పేరిట షో ఏర్పాటుకు సన్నాహాలు చేస్తూనే టిక్కెట్లను సైతం విక్రయించాడన్నారు. పోలీసుల అనుమతి లేకుండా న్యూ ఇయర్ ఈవెంట్లు నిర్వహించినా, టిక్కెట్ల విక్ర యానికి పాల్పడినా చట్టరిత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.




విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న మాదాపూర్ ఏడిసిపి ఎన్.నర్సింహారెడ్డి

### గత చరిత్ర ఆధారంగానే అనుమతి: మాదాపూర్ ఏడిసిపి

హైటెక్‌సిటీ పరిధిలోని మాదాపూర్ జోన్ పరిధిలో న్యూ ఇయర్ ఈవెంట్లు నిర్వహించాలనుకునే వారికి ఇప్పటికే నిబంధనలపై అవగాహన కల్పించడం జరిగిందని మాదాపూర్ ఏడిసిపి నర్సింహారెడ్డి తెలిపారు. మాదాపూర్ జోన్ పరిధిలో ఇప్పటి వరకు మొత్తం 23 దరఖాస్తులు రాగా, కేవలం ఒక్కరికి మాత్రమే అనుమతి మంజూరు చేశామన్నారు. న్యూ ఇయర్ ఈవెంట్లు నిర్వహించే ఆర్గనైజేషన్ల గత చరిత్ర, గతంలో ఈవెంట్ నిర్వహించిన విధానం, ఈవెంట్ నిర్వహించే ప్రాంతం, పార్కింగ్ అనుకూలత, సిసి కెమెరాలు, లైటింగ్, ఎక్సైజ్ అనుమతి, సెక్యూరిటీ తదితర వసతులు, సౌకర్యాలను పరిశీలించిన తరువాతే ఈవెంట్లకు అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. వినియోగదారుల ముసుగులో ఎవరైనా ఈవెంట్ల వద్ద డ్రగ్స్ విక్రయిస్తే ఈవెంట్ ఆర్గనైజర్లే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. మహిళల మీద అసభ్యంగా ప్రవర్తిస్తే బాధ్యులతో పాటు షో నిర్వాహకుల మీద సైతం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. 31వ తేదీ అర్థరాత్రి 1గంట వరకు ఈవెంట్‌ను మూసివేయాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. ఈవెంట్ల వద్ద ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా ఆర్గనైజర్లే చర్యలు తీసుకోవాలని, సిసి కెమెరాల పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. గేటెడ్ కమ్యూనిటీల్లో ఈవెంట్ల కోసం సైతం స్థానిక ఏసిపి నుంచి సౌండ్ పర్మిషన్ తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం మీద ప్రత్యేక బృందాలతో నిఘా ఉంచామని, ప్రజలకు ఏ విధమైన సమాచారం ఉన్నా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు.



## కలకింపుగా భరతనాట్య కళాకార ద్వయం ఆరంగేట్రం

రవీంద్రభారతి, డిసెంబరు 25 ప్రభాతవార్త : ప్రఖ్యాత నాట్యగురువు డా. చిత్రనారాయణ్ శిష్యులు ఎర్రంరెడ్డి శ్రీహంసిక, ముత్యాల వర్షిణిల భరతనాట్య కళాకారుల ద్వయం ఆరంగేట్రం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో సోమవారం ఉదయం ముగ్ధమనోహరంగా కనుకింపుగాసాగి ఆహుతులను మంత్రముగ్ధులను చేసింది. కళాకారిణులు తమ ఆరంగేట్రంను ముందుగా నాటైరాంగం ఆదితాళంలో పుష్పాంజలి అంశంతో ప్రారంభించి తదుపరి వర్ణం, పూర్వకళ్యాణిరాగం ఆదితాళంలో ప్రదోష సమయాది, అన్నమాచార్య కీర్తన, ఓకారం రూపిణి, విసనకార కన్నం, చివరిగా రంజనిరాగం ఆదితాళంలో తిల్లాన అంశాలను ఎంతో శృతి లయబద్ధంగా అద్భుత హావభావాలను ప్రదర్శించారు.

## పాతబస్తీలో శ్రీస్వామి వారి అక్షింతలు శోభాయాత్ర




కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు బిజెపి నగర నాయకులు రమేష్ యాదవ్

చార్మినార్,డిసెంబరు 25 ప్రభాతవార్త : అయోధ్య శ్రీ రామ మందిర నిర్మాణం పూజిత అక్షింతలు శోభా యాత్ర సోమవారం పాతబస్తీకి చేరుకుంది.పాతబస్తీ గౌలిపుర డివిజన్ పరిధి లోని పూలబండ, శ్రీ పంచ ముఖీ ఆలయం,శ్రీ కృష్ణదేవాలయంతో పాటు పలు ప్రాంతాలలో శ్రీ స్వామి వారి అక్షింతలు శోభాయాత్ర అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో నగర బిజెపి నాయకులు రమేష్ యాదవ్,న్యాయవాది సత్యవీర్,రవి,మహేష్,సంతోష్, ప్రవీణ్,రఘువీర్, రాముతో పాటు పలువురు పాల్గొన్నారు.

# హెడ్‌లైట్లతో జాగ్రత్త!

కళ్లు చెదురు తున్నాయ్



కార్లు, బైక్‌లపై దూకుడు ప్రదర్శించే వాహనదారులు తెల్లటి మిరుమిట్లు గొలిపే ఎల్ఈడీ లైట్లతో ఎదురుగా వచ్చే వాహనదారులను గందరగోళానికి గురిచేస్తున్నారు. దీంతో వారు డివైడర్‌లకు ఢీకొట్టుకోవడం వంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. గంటకు 80 కిలోమీటర్లపైగా వేగంగా బండి నడిపే వ్యక్తి ఈ లైట్ల కారణంగా డ్రైవింగ్‌పైన పట్టు కోల్పోయి క్షణాల్లో ప్రమాదం బారిన పడుతున్నారు.

నగరంలో వీధిలైట్ల వెలుతురులో రోడ్డు స్పష్టంగా కనిపించినా సరే చాలా మంది హైబీమ్ లైట్లతో పాటు రకరకాల లైట్లను వెలిగిస్తూ దూసుకెళ్లారు. సాధారణంగా మద్యం మత్తులో బండి నడిపేవాళ్లు అదుపుతప్పి డివైడర్‌లు, చెట్లు, విద్యుత్ స్తంభాలను ఢీకొంటున్నారు. కానీ హెడ్‌లైట్ల వల్ల కూడా దృష్టి చెదిరి ఈ తరహా ప్రమాదాలు చోటుచేసుకోవడం గమనార్హం. సైబరాబాద్, రాచకొండ పరిధిలో ఈ హెడ్‌లైట్ల వల్లనే చోటుచేసుకున్నట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు.

- హెడ్‘లైట్’లతో చెదురుతున్న వాహనదారుల దృష్టి
- హై బీమ్ హెడ్‌లైట్లతో రక్తసిక్తమవుతున్న రహదారులు
- డ్రైవింగ్‌పైన పట్టు కోల్పోయి క్షణాల్లో ప్రమాదం బారిన పడుతున్న వైనం డ్రైవర్లు

హైదరాబాద్, డిసెంబరు 25 ప్రభాతవార్త : రాత్రిపూట దారి చూపే వాహనాల హెడ్‌లైట్లే రహదారులను రక్తసిక్తం చేస్తున్నాయి. ఎదురెదురుగా వచ్చే వాహనాల హెడ్‌లైట్ లతో డ్రైవర్‌ల దృష్టి చెదిరి ప్రమాదాలకు దారి తీస్తు న్నాయి. గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రతి సంవత్సరం 15 శాతానికి పైగా ఇలా హైబీమ్ హెడ్‌లైట్ల వల్లే చోటుచేసుకుంటున్నట్లు నిపుణులు చెబుతున్నారు. దీంతో అవుటర్ రింగ్‌రోడ్డు, ఫ్లైఓవర్‌లు, ప్రధాన రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. మోటారు వాహన చట్టంలోని 125వ నిబంధన ప్రకారం రాత్రి సమయంలో వాహనాలను నడిపేటప్పుడు హైబీమ్ నుంచి లోబీమ్‌కు హెచ్‌లైట్లను మార్చాల్సినప్పుడు తప్పనిసరిగా డిప్పర్‌లను వినియోగించాలి. కానీ చాలా మంది డిప్పర్‌లు వేయకుండానే హైబీమ్ లైట్లను జిగేల్ మనిపిస్తున్నారు. దీంతో ఆ లైట్ల వెలుతురు ఎదురుగా వచ్చే వారి కళ్లపై పడి ఆకస్మాత్తుగా చీకట్లు కమ్ముకుంటున్నాయి.

### వైట్ లైట్స్ యమ డేంజర్

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అదనపు హంగులతో రహదారులపై హడలెత్తించే కార్లు, బైక్‌లు తదితర వాహనాలకు కొంత కాలంగా లైట్ ఎమిటింగ్ డయోడ్ లైట్‌లను (ఎల్ఈడీ)ను వినియోగిస్తున్నారు. ఇవి తక్కువ ఇంధనంతో ఎక్కువ కాంతినిస్తాయి. -సాధారణ హాలోజన్, హెచ్ఐడీ (హై ఇంటెన్సిటీ డిశ్చార్జ్) లైట్ల స్థానంలో ప్రస్తుతం వీటిని ఎక్కువ సంఖ్యలో వినియోగిస్తున్నారు. -హైబీమ్‌లో ఈ లైట్లను వినియోగించినప్పుడు ఒక ఫోకస్‌గా వెలువడే కాంతి నేరుగా కళ్లపై పడడంతో చీకట్లు కమ్ముకుంటున్నాయి. -నిజానికి హెడ్‌లైట్లలో ఉండే హాలోజన్, హెచ్ఐడీ, ఎల్ఈడీ వంటి ఏ లైట్లయినా సరే హై బీమ్‌లో ఉన్నప్పుడు ఎదురుగా వచ్చే వాహనదారులకు ఇబ్బంది కలగకుండా వాటిని లోబీమ్‌లోకి మార్చాలి. ఇందుకోసం డిప్పర్ వేయాలి. కానీ చాలా మంది నిర్లక్ష్యంగా డిప్పర్‌లు వేయడం లేదు. -హెడ్‌లైట్ల వల్ల జరిగే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని రవాణాశాఖ గతంలో బ్లాక్ ఫిల్మ్ నిబంధన తెచ్చింది. లైట్లపై భాగాన్ని కొంత మేరకు బ్లాక్‌ఫిల్మ్‌తో కప్పి ఉంచేవారు. కానీ దీనివల్ల హెడ్‌లైట్ వ్యవస్థ దెబ్బతింటుందని ఫిర్యాదులు రావడంతో దీనిని రద్దు చేశారు. -ఈ తర్వాత హెడ్‌లైట్లలో హైబీమ్, లో బీమ్ లైట్లు వచ్చేశాయి. 30 మీటర్ల లోపు దారి కనిపించేందుకు లోబీమ్ లైట్లను, అంతకంటే ఎక్కువ దూరానికి హైబీమ్ లైట్లను వినియోగించాలి. -అత్యధిక ధ్వని కాలుష్యం కలిగించేలా హారన్‌లు మోగించడం ఎలా నేరమో, అవసరానికి మించిన లైట్ల వినియోగం కూడా అంతే. కానీ చాలా మంది ఈ నిబంధన పాటించడం లేదు. ఆర్టీఏ, పోలీసు అధికారులు కూడా హెడ్‌లైట్ల నియంత్రణపైన దృష్టి పెట్టకపోవడం గమనార్హం.

# ఉత్సాహంగా.. ఉల్లాసంగా..

## హైదరాబాద్ పబ్లిక్ స్కూలు శతాబ్ది ఉత్సవాల ముగింపు







బేగంపేట డిసెంబరు 25,ప్రభాతవార్త : బేగంపేట హైదరాబాద్ పబ్లిక్ స్కూలు లో శతాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమాలు సోమవారం సందడిగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన మ్యాజిక్ షో,హాస్య కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. హెచ్‌పీఎస్‌లో విద్యనభ్యసించి విభిన్న రంగాల్లో స్థిరపడి,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు గాంచిన పూర్వ విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమం వారి కుటుంబ సభ్యులతో కల్సి ఉత్సాహంగా,ఉల్లాసంగా గడిపారు.వారి కోసం నిర్వహించిన క్రీడోత్సవాల్లో భాగంగా ఆటల పోటీల్లో పాల్గొని సత్తా చాటారు.పాఠశాల పూర్వ విద్యార్థుల రాక సందర్భంగా ప్రస్తుత పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారితో పాటు సుమారు మూడు వేల మంది విద్యార్థులు,వారి తల్లి దండ్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా గోల్ఫ్ పోటీలలో పాల్గొన్నారు. క్రికెట్, ఫుట్‌బాల్,బాస్కెట్ బాల్, చదరంగం,టెన్నిస్,పరుగు పందాలు,క్యారమ్స్ పోటీలలో తలపడి వారి సత్తాను చాటారు.పారిశ్రామిక వేత్తలుగా ఉన్న వారు ప్రత్యేకంగా సమావేశమై తమ జీవితంలో సాధించిన విజయాలను గుర్తుకు తెచ్చుకున్నారు.హైదరాబాద్ స్కూలు వందేళ్ల ప్రస్థానాన్ని తెలియజేసేలా ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీ ఆకట్టుకుంది.పూర్వ విద్యార్థులు ఈ గ్యాలరీని ఎంతో ఆసక్తిగా గమనించారు.ఈ సందర్భంగా ప్రదర్శించిన బ్రిటీష్,నిజాం కాలం నాటి వింటేజీ కార్ల ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది.సుమారు 90 వరకు విభిన్న రకాల పాతకార్లను ఈ ప్రదర్శనలో ఉంచారు. ఇందులో ఉన్న కొన్ని కార్లు పూర్వ విద్యార్థులకు చెందినవి కావడం గమనార్హం. పాఠశాల ఆవరణలోని బసాలత్ జా స్టేడియంలో ఏర్పాటు చేసిన శతాబ్ది కార్నివాల్, ప్రత్యేక ఆకర్షణగా నిల్చింది.విభిన్న రుచుల ఆహార పదార్థాలు విద్యార్థులు తయారు చేసిన వస్తువులతో స్టాల్స్‌ను ఏర్పాటు చేసారు.హైదరాబాద్ పబ్లిక్ స్కూలు లో విద్యను అభ్యసించి విభిన్న రంగాల్లో ప్రసిద్ది చెందిన పూర్వ విద్యార్థులు శతాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమాలకు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.స్విగ్గీ కో ఫౌండర్ నందన్ రెడ్డి,జీవీకే గ్రూప్ వైస్ ఛైర్మన్ జి.వి.సంజయ్‌రెడ్డి,ప్రాక్టర్ అండ్ గ్యాం బుల్ సీఈఓ శైలేష్ జెజురీకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికయిన టీఎస్‌యూటిఎఫ్ గురుకులం రాష్ట్ర కమిటీ నాయకులు

## గురుకుల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు తక్షణమే చేపట్టాలి

### టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్

ముషీరాబాద్, డిసెంబర్ 25, ప్రభాతవార్త: గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు తక్షణమే చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ గురుకులం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం టీఎస్ యూటీఎఫ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ ఉపాధ్యాయుల విభాగం రాష్ట్ర కమిటీ సమావేశం దోమలగూడలోని టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావరవి, కోశాధికారి టి.లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో 160 గురుకులాలు, 23 ఏకలవ్య ఆదర్శ గురుకులాలు గురుకులం సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయని, వీటిలో పనిచేసే ఉపాధ్యాయులకు ఆరు సంవత్సరాలు గడిచినా రెగ్యులరైజ్ చేయకపోవటం, బదిలీలు, పదోన్నతులు కల్పించకపోవటం శోచనీయమని అన్నారు. ఉపాధ్యాయులపై బోధనేతర పనుల భారాన్ని తగ్గించాలని, శ్రమకు తగిన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం టీఎస్‌యూటీఎఫ్ కు అనుబంధంగా గురుకులం ఉపాధ్యాయుల విభాగం రాష్ట్రకమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డాక్టర్ బి.సురేందర్, ప్రధాన కార్యదర్శిగా వి.హరీందర్‌రెడ్డి, కోశాధికారిగా ఎస్.రవికుమార్ లతో పాటు మరో 15 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం



సమావేశంలో మాట్లాడుతున్న చామకూరి నర్సయ్య

సైఫాబాద్, డిసెంబరు 25 ప్రభాతవార్త: మహాత్మా జ్యోతి రావ్‌పూలే, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్, కమ్యూనిస్టు సిద్ధాంతాల ఆచరణతో 'ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ' (సిపియుఎస్ఐ) ఆవిర్భావ జరిగిందని ఆ పార్టీ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు సోమ వారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ అధికార ప్రతినిధి చామకూరి నర్సయ్య, సభ్యులు వెంకట్‌యాదవ్, శివకుమార్, వెంకన్న, జీవన్ తదితరులు మాట్లాడుతూ ఇండియా విప్లవానికి ఇండియా బాట చూపిన ఇండియా విప్లవ సారధి, దళిత, బహుజన ప్రశామికి వర్గ విముక్తి సిద్ధాంత కర్త మారోజు వీరన్న ఆశయ సిద్ధి కోసమే ఈ పార్టీ అవిర్భావం జరిందన్నారు. వీరన్న ఆశయాలనున, సిద్ధాం తాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలను చైతన్యవంతులుగా చేయడమే తమ పార్టీ లక్ష్యమన్నారు. ఆదే విధంగా త్వరలోనే పార్టీ ప్లీనరీ సమావేశాన్ని నిర్వహించి పార్టీ విధి, విధానాలను ప్రకటిస్తామన్నారు. ప్రస్తుతం ఐదు జిల్లాల సంబంధాలతో ఏర్పాటు చేసుకున్నామని త్వరలోనే దేశవ్యాప్తంగా విస్తరింపజేసి సంఘటిత నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ, హిందూ ఫాసిజంపై, మతోన్మాద వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర వ్రహిస్తామని, ప్రశ్నించే ఉద్యమకారులపై ఉక్కుపాదం మోపడాన్ని నిరసిస్తూ, ఐక్యపోరాటాలు నిర్మిస్తూ విశాలమైన ప్రజా ఉద్యమాలకు కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. మరోజు వీరన్న సిద్ధాంత వెలుగులో పనిచేస్తున్న పార్టీలు, వేదికలన్నింటిని ఒకే గోడుకు కిందకు తీసుకురావాలని, వీరన్నతో పనిచేసిన మిత్రులందరు ఆచరణలో కొనసాగాలని వారు విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు వారు మారోజు వీరన్న చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# యేసు మార్గంలో పయనించాలి : తలసాని శ్రీనివాస్ యాదవ్




సికింద్రాబాద్ వెస్లీ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో ప్రార్ధనలు చేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు, క్రిస్టియన్లకు క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్లను అందజేస్తున్న కాంగ్రెస్ నేత బొల్లు కిషన్ తదితరులు

**కంటోన్మెంట్..** సాటి వారి పట్ల ప్రేమతో వ్యవహరిస్తూ సన్మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ క్లాక్‌టవర్ సమీపంలోని వెస్లీ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. బిషఫ్ పద్మారావు, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఆశీర్వచణం చేశారు. చర్చి ఆధ్వర్యంలో తలసానిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు పుట్టిన రోజును (క్రిస్మస్) పండగను ప్రపంచ వ్యాప్తంగా గొప్పగా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో చర్చిఫాదర్ జేమ్స్, చర్చి కమిటీ ప్రతినిధులు చందన్, సుధీర్, దివాకర్, దేవసహాయం, కమలాకర్, ప్రాన్సీస్, బిఆర్ఎస్ నాయకులు ఆకుల హరిక్రిష్ణ, అత్తెల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**యేసుక్రీస్తు బోధనలు ప్రపంచానికి ప్రభావితం చేశాయి : బొల్లు కిషన్**

**అడ్డగుట్ట..** మానవత్వాన్ని చాటే యేసుక్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ప్రభావితం చేశాయని,శాంతి,కరుణ,సహనం, ప్రేమతో దీవించిన యేసుక్రీస్తు అందరికి ఆచరణీయమని కంటోన్మెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌ఛార్జి బొల్లు కిషన్ తెలిపారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లోని షారోన్ సీజిఎం ప్రార్ధన మందిరంలో ఫాస్టర్ జి.జాన్‌పాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు వారు ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు పి.యేసుదాస్,డి.బాబురావ్,అబ్రహం, ఎబినేజర్, సి.హెచ్.రాజు, జయరాజు, మల్లయ్య,కాంగ్రెస్ నాయకులు బాల్‌రాజ్ యాదవ్, బంగారు సదానంద్, ఎస్.వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

**క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జక్కుల మహేశ్వర్ రెడ్డి**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం కంటోన్మెంట్ 1వ వార్డు బోయిన్‌పల్లిలోని చర్చిలో నిర్వహించిన వేడుకలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్లు జీవరత్నం, బి.ఎన్.మూర్తి, జాన్ విక్టర్, నాగేశ్వర్ రావ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**అఫ్జల్‌గంజ్..** భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహరి వాజ్‌పేయి జయంతిన్ని పురస్కరించుకుని సోమవారం నాంపల్లి బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దివంగత నేత,మాజీ ప్రధాన మంత్రి వాజ్‌పేయి చిత్రపటానికి బిజెపి గ్రేటర్ హైదరాబాద్ బిజెపి నాయకులు డి.గోపాల్‌జీ పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు.ఈకార్య క్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**సౌత్‌లాలాగూడ బాప్టిస్టు చర్చ్‌లో ప్రత్యేక ప్రార్ధనలు**

**తార్నాక..** క్రిస్మస్ వేడుకల్లో భాగంగా సౌత్‌లాలాగూడ బాప్టిస్టు చర్చ్‌లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు చర్చిలో వందలాది మంది ప్రార్ధనలు, ఆరాధనో పాల్గొన్నారు. ప్రార్ధనల అనంతరం ఒకరి కొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా చర్చ్‌ను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రెవ.పీజే ప్రకాశం, రెవ.డి.విల్సన్, రెవ.ఎం. విద్యాసాగర్, అధ్యక్షులు వై.పురుషోత్తం, కార్యదర్శి విక్టర్ నవీన్ కుమార్, కోషాది కారి డా.టి.యేసుపాదం, ఉపాధ్యక్షులు కె.జె. జాషువా, సంయుక్త కార్యదర్శి జాన్సన్ పాకాలతో పాటు పలువురు పాల్గొన్నారు.


మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయ్ జయంతి నివాళ్లు అర్పిస్తున్న బిజెపి నాయకులు డి.గోపాల్‌జీ


రాంగోపాల్‌పేట డివిజన్ లో అటల్ బిహారీ వాజ్‌పేయ్ జయంతి వేడుకలలో పాల్గొన్న కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్



సౌత్‌లాలాగూడ బాప్టిస్టు చర్చ్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న పాస్టర్లు


క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ,బిఆర్ఎస్ నాయకులు మహ్మద్ ఇలియాస్ ఖురేషీ,,ఆనందరావు

**ప్రత్యేక స్థానం సంపాదించుకున్న వాజ్‌పేయ్**

**బేగంపేట..** సనత్ నగర్ నియోజకవర్గం పరిధిలోని రాంగోపాల్‌పేట డివిజన్ లో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 99వ జయంతి వేడుకలు ఘ నంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు చీరె సత్యనారాయణ అలియాస్ చీరె సుచి త్రా శ్రీకాంత్,ఆకుల ప్రతాప్,సాగర్, నరేందర్ పాల్,శ్రీనివాస్ ధన్ రాజ్, స్వప్న,కోమల్, అశ్వని, కిరణ్,శ్రీకాంత్,కార్యకర్తలు పాల్గొన్నారు.


అంబర్‌పేట చర్చిలో ఎమ్మెల్యే కాలేరు సత్కరిస్తున్న పాస్టర్

## చర్చి ప్రార్ధనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

హైదరాబాద్, డిసెంబరు 25 ప్రభాతవార్త: క్రిస్టమస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సోమవారం నియోజకవర్గంలోని పలు చర్చిల్లో పాల్గొన్నారు. క్రైస్తవులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపి కేక్‌లను కట్ చేశారు. అలాగే పాస్టర్లకు సన్మానం చేశారు. కాచిగూడలోని సెయింట్ థామస్ చర్చి, అంబర్‌పేటలోని సిపిఎల్ చర్చి, జాషువా చర్చిలను ఎమ్మెల్యే సందర్శించి ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ది హోప్ చర్చి ప్రతినిధి క్రిషన్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో, బీతల్ చర్చి వారి ఏకే ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్ధనల్లో కూడా కాలేరు వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు చర్చిల ఫాదర్స్‌ను, పాస్టర్లు, క్రైస్తవ నాయకులను ఘనంగా సత్కరించారు. అలాగే పలువురు పాస్టర్లు ఎమ్మెల్యేను కూడా సత్కరించారు.

## బోయిన్‌పల్లిలో ఘనంగా అయ్యప్పడిపూజలు


అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొన్న జంపనప్రతాప్

కంటోన్మెంట్,డిసెంబర్ 25 ప్రభాతవార్త: న్యూ బోయిన్‌పల్లి అయ్యప్ప సొసైటీలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నసందర్భంగా నిర్వహించిన పంచామృతాభిషేకం, 18 పది మెట్లకు పూజలు, స్వామివారికి తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు మధు, గిరి, మల్లేశ్, గణేష్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి


వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బిజెపి శ్రేణులు

మూసాపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త : అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం వివేకానంద నగర్ కాలనీలోని బిజెపి పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు నర్సింగరావు ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు డాక్టర్ అటల్ బిహార్ వాజ్‌పేయి 99వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కొరదాల నరేష్ పాల్గొని వాజ్‌పేయి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ భారతదేశంలో సుపరిపాలన అందించిన ఘనత డాక్టర్ వాజ్‌పేయ్‌కు దక్కుతుందని, నీతి నిజాయితీతో కూడిన పరిపాలన చేశారన్నారు. తను తలుచుకుంటే 1996 సంవత్సరం సమయంలో ప్రక్క పార్టీలోని సభ్యులను తీసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం వచ్చినప్పటికీ అవినీతికి పాల్పడకుండా తాను నమ్మిన సిద్ధాంతానికే కట్టుబడి ప్రభుత్వాన్ని రద్దు చేసుకుని మళ్ళీ ఎన్నికలకు పోయిన సందర్భాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ మణిభూషణ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మనోజ్, బిజెపి సీనియర్ నాయకులు కేశవరావు, మహిళా మోర్చా నాయకురాలు మమత, తిమ్మయ్య పాల్గొన్నారు.

## క్రిస్టమస్ వేడుకల్లో అంబర్‌పేట కాంగ్రెస్ నేతలు


క్రిస్టమస్ వేడుకల్లో కానుకలు అందజేస్తున్న వి.హనుమంతరావు, డాక్టర్ రోహిన్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్..** క్రిస్టమస్ వేడుకల్లో అంబర్‌పేట కాంగ్రెస్ సీనియర్ నేతలు పాల్గొన్నారు. పాస్టర్ అబ్రహం ఆధ్వర్యంలో క్రీస్తు విశ్వాస ప్రార్ధన మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఎంపి వి.హనుమంతరావు, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అంబర్‌పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన డాక్టర్ సి.రోహిన్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వేడుకల సందర్భంగా కానుకలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్, పి.నారాయణస్వామి, గరిగంటి రమేష్, పులి జగన్, దిడ్డి రాంబాబు, కె.మురళీకృష్ణ, రామ్మోహన్,మోతె రోహిత్, శ్రీధర్‌గౌడ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌దళ్ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకులు, ప్రార్ధనలు

సైఫాబాద్, డిసెంబరు 25 ప్రభాతవార్త: ప్రపంచానికి శాంతి, ప్రేమ, దయాగుణాలను అందించిన మహా గోప్ప వ్యక్తి ఏసుక్రిస్తు అని లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు కొనియాడారు. క్రిస్మస్ సందర్భంగా సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఏసు క్రిస్తు బోధనలు ప్రపంచానికి మార్గదర్శకమని, ఆయన చూపిన మార్గంలోనే జనులందరు నడవాలని విజ్ఞప్తి చేశారు. శాంతి, సామరస్యం, ప్రేమ ద్వారానే ఏదైన సాధించవచ్చునని జీసస్ రుజువుచేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# ఆరు గ్యారెంటీల అమలుకు పనిచేయాలి: విహెచ్

**కీలక వ్యాఖ్యలు చేసిన మాజీ ఎంపి విహెచ్**


కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపి విహెచ్. మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి, డిసిసి అధ్యక్షుడు అనీల్‌కుమార్‌యాదవ్, కన్నా డేనియెల్ తదితరులు

చిక్కడపల్లి, డిసెంబరు 25 ప్రభాతవార్త: నిత్యం లీడర్లు గాంధీభవన్ చుట్టూ తిరగడం కాదు, ప్రజల్లో ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే ఆరు గ్యారెంటీల అమలు కోసం పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపి వి.హన్మంతరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా అర్హులు ఈ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకునే విధంగా ప్రజల్లో ఉండి పనిచేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో గాంధీనగర్ వైజంక్షన్ వద్ద నగర కాంగ్రెస్ పూర్వ అధ్యక్షుడు ఎస్.కృపారావు కుమారుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కన్నాడేనియెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో విహెచ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే, ఎఐసిసి కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు ఎం.కోదండరెడ్డి, డిసిసి అధ్యక్షుడు ఎం.అనీల్‌కుమార్ యాదవ్‌తో కలిసి పాల్గొన్న అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పై విధంగా స్పందించారు. ఈ నెల 28 నుంచి 2024 జనవరి 6వ తేదీ వరకు రాష్ట్రంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని అమలు చేయాలని, ఆ సమయంలో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన వినతిపత్రాలు, దరఖాస్తులను స్వీకరించాలని రెండు రోజుల కింద నిర్వహించిన జిల్లా కలెక్టర్‌లు, ఎస్పీల సమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వాజీద్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణాయాదవ్, గుర్రం శంకర్, ఎన్.అంజిరెడ్డి, పాశం అనీల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు క్రిస్మస్ కేక్‌ను విహెచ్‌తో పాటు కోదండరెడ్డి, అనీల్‌కుమార్‌యాదవ్ కట్ చేశారు.

## వైభవంగా నాటక మంజరి, శారద గీతాలు ఆవిష్కరణోత్సవం


శారదా గీతాలు ఆడియోను ఆవిష్కరిస్తున్న ఆదిత్యప్రసాద్ తదితరులు

నాంపల్లి, డిసెంబరు 25 ప్రభాతవార్త : రాగమనేది ఈరోజు ముఖ్యంగా కీర్తనని, స్వర సాహిత్యాల సమ్మేళనం.. ఈ రెంటికి పెద్దలు మనకందించిన సంప్రదాయం చాలా ముఖ్యమన్న మంగళగిరి ఆదిత్య ప్రసాద్ దానికి సద్గురు తోడవుతారన్నారు. ఆర్‌బిఐ మాజీ సహ కోశాధికారి సోమంచి రామకృష్ణ విఠల్, సోమంచి శారదాదేవి ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ప్రబంధ నాటకమంజరి, ప్రసిద్ధ నాటకమంజరి, ఏకపాత్రాభినయ మంజరి-1 పుస్తకాలు, శారద గీతాలు ఆడియో ఆల్బమ్ ఆవిష్కరణోత్సవాలు వైభవోపేతంగా జరిగాయి. ప్రముఖ రచయిత అచ్యుతుని శంభుప్రసాద్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆకాశవాణి మాజీ డిప్యూటీ డైరెక్టర్ మంగళగిరి ఆదిత్య ప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విశిష్ట అతిథులు ఓలేటి పార్వతీశం, ఉప్పలూరి సుబ్బరామశర్మ, ఎ.మల్లయ్య తదితర ప్రముఖులు కలిసి ప్రబంధ నాటక మంజరిని ఓలేటి, ప్రసిద్ధ నాటక మంజరిని ఎ.మల్లయ్య, ఏకపాత్రాభినయ మంజరి-1 పుస్తకాన్ని సుబ్బరామశర్మ, భాగి నారాయణమూర్తి సంగీతంలో రూపొందిన శారద గీతాలు ఆడియో ఆల్బమ్‌ను ఆదిత్య ప్రసాద్ ఆవిష్కరించారు.

**తెలంగాణ రాష్ట్ర తొలి ఉద్యమకారిణి**

# టి.ఎన్.సదాలక్ష్మి జీవితం ఆదర్శవంతం

**హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ**


టిఎన్ సదాలక్ష్మి జయంతి సభలో ప్రసంగిస్తున్న హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

ముషీరాబాద్, డిసెంబర్ 25, ప్రభాతవార్త: తెలంగాణ తొలి ఉద్యమకారిణి, మాజీ మంత్రి టి.ఎన్.సదాలక్ష్మి జీవితం మనకు ఆదర్శవంతమని హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కొనియాడారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో టి.ఎన్.సదాలక్ష్మి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై దత్తాత్రేయ సదాలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీతి, నిజాయితీ, నిబద్ధతతో కూడిన సేవలు అందించిన సదాలక్ష్మి పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు. ఈరోజుల్లో ఎంత డబ్బు ఉంటే అంత పెద్ద రాజకీయ నాయకుడిగా చెలామణి అవుతున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు. ట్యాంక్‌బండ్‌పై, నిజామాబాద్ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో టీఎన్ సదాలక్ష్మి విగ్రహాలు ఏర్పాటుకోసం గతంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడటం జరిగిందని, ఇప్పుడు కూడా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సదాలక్ష్మి విగ్రహాలు ఏర్పాటుచేయాలని కోరుతూ లేఖ రాస్తానని తెలిపారు. మాదిగ మేధావుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం టిఎన్ సదాలక్ష్మి విగ్రహాలు ఏర్పాటుచేయకపోతే చందాలు వసూలు చేసి విగ్రహం ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. ఎస్సీ ఎస్టీ జాతీయ కమీషన్ మాజీ సభ్యులు కే.రాములు మాట్లాడుతూ టిఎన్ సదాలక్ష్మి నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని అన్నారు. సదాలక్ష్మి కుమారుడు డాక్టర్ వంశీతిలక్ మాట్లాడుతూ సదాలక్ష్మి విగ్రహాలు ఏర్పాటుచేసి, ఆమె జయంతి, వర్ధంతులు అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లేబర్ డిపార్ట్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాణి కుమిదిని, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విదేశాలలో ఉంటూ భారతదేశ అభ్యున్నతికి కృషి అభినందనీయం

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్**



సమావేశంలో పాల్గొన్న ఎంపీ బండి సంజయ్ తదితరులు

హైదరాబాద్, డిసెంబర్ 25, ప్రభాతవార్త: ప్రపంచంలోనే శక్తివంతమైన భారతదేశాన్ని నిర్మించడంలో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ (జీటీఏ) భాగస్వామ్యం కావాలని బీజేపీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ పిలుపునిచ్చారు. సోమవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని హోటల్ మారియట్‌లో ఎన్నారైలు, ఓ టీవీ అధినేత మల్లారెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డిల ఆధ్వర్యంలో జీటీఏ తొలి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ మంత్రి ఈటెల రాజేందర్‌తో కలసి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ అనేక మంది ఎన్నారైలు డబ్బులేకున్నా కష్టపడి పైకి రావటమే కాకుండా ఎక్కడో విదేశాలలో ఉంటూ భారతదేశ అభ్యున్నతికి కృషి చేయటం అభినందనీయమని అన్నారు. ప్రవాస తెలంగాణ వాసులతో కలిపి ఏర్పాటుచేసిన జీటీఏ ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటుచేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి హాజరవటం ఆనందంగా ఉందన్నారు. జీటీఏ ఫౌండర్ మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల గురించి ఇతర దేశాల్లో చాటుతుంది తామేనని అన్నారు. ఎన్నారై తలచుకుంటే రాజకీయ నాయకులకన్నా ఎక్కువ అభివృద్ధి చేసి చూపించగలరని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఈ మీట్ ఉంటుందని, దీని ద్వారా తెలంగాణలోని సమస్యలను తెలుసుకోవటంతోపాటు భవిష్యత్తులో చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించి, ముందుకుసాగుతామని తెలిపారు. జీటీఏ యూఎస్ఏ ఛైర్మన్ విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో పుట్టి ఇక్కడే చదువుకొని, ఇతర దేశాలకు వెళ్లి ఒక హోదాను సంపాదించి, పుట్టిన ఊరుతోపాటు తెలంగాణకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ జీటీఏ ఏర్పాటుచేయటం జరిగిందని వివరించారు. బీజేపీ నేత రాణి రుద్రమ మాట్లాడుతూ ఎన్నారైలంతా ఇదే ఉత్సాహంతో పనిచేయాలని, తామంతా జీటీఏకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్నారైలను చూస్తూ ఉంటే అన్ని దేశాలను ఒకే వేదికపై చూస్తున్నట్లు ఉందని, ఇటువంటి మంచి కార్యక్రమంలో తమను భాగస్వామ్యం చేసినందుకు ఆనందంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే యశశ్వినిరెడ్డి మాట్లాడుతూ ఎన్నారైలు అంటే సంవత్సరానికి ఒకసారి వచ్చి కుటుంబాన్ని కలిసి వెళ్లే వారు మాత్రమే కాదని జీటీఏ నిరూపించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఈ.పెద్దిరెడ్డి, జీటీఏ అడ్వైజర్ రవీందర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ విజయేందర్‌రెడ్డి, జె మీడియా అధినేత నరేందర్, ప్రతిప్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, సమత, గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఇండియా ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, అభిషేక్‌రెడ్డి, అడ్వైజర్ రవీందర్‌రెడ్డి, ప్రమోద్‌రెడ్డి, స్వామి, రాజగోపాల్, ప్రమోద్‌కుమార్, జేడీ చక్రవర్తి, శ్రీవికాస్, డాక్టర్ చరణ్‌జిత్, డాక్టర్ శోభాదేవి, వాషింగ్టన్ డీసీ నుండి తిరుమల్ మునుకుంట్ల, రాము ముంద్రాతి, ప్రవీణ్, సంపత్ దేశినేని, రామ్‌మోహన్ రేగులపాటి, యోయో మీడియా సీఈఓ నవీన్‌రెడ్డి, ఛీఫ్ ఎడిటర్ స్వర్ణవిజిత, ప్రజా ప్రతినిధులు కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, వేముల వీరేశం, భూపతిరెడ్డి, మదన్‌మోహన్‌రావు, ఎన్నారైలు ఝాన్సీ రెడ్డి, కొండారెడ్డి రవీందర్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డి, నటులు రోహిత్ కుమార్ తెలంగాణ ఫోక్ సింగర్లు భిక్షు నాయక్, గంగమ్మ, పారిజాతం మరియు ఇండియాకు చెందిన 150 మంది బోర్డు సభ్యులు పాల్గొన్నారు.


మానికేశ్వరీనగర్‌బస్తీలో బోర్‌వెల్‌ను ప్రారంభిస్తున్న బిజేపీ నాయకులు

## ప్రభుత్వ పాఠశాలలో బోర్‌వెల్ ప్రారంభం

తార్నాక, డిసెంబర్ 25 ప్రభాతవార్త: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదేశాలతో తార్నాక డివిజన్ పరిధిలోని మాణిశ్వరీనగర్ బస్తీలోగల ప్రభుత్వ పాఠశాలలో బోర్‌వెల్ ను సోమవారం ప్రారంభించారు. ఎంపీ నిధులతో విద్యార్థుల సౌకర్యం కోసం బోర్‌వెల్‌ను ప్రారంభించడం పట్ల స్థానికులు, పిల్లలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అజయ్ ముదిరాజ్, అయ్యప్ప రెడ్డి, కన్నం వేణు, ఎల్లయ్య, ఈశ్వరయ్య సేట్, రాములు సేట్‌తో పాటు స్థానికులు పాల్గొన్నారు.

## సినీ, భక్తి సంగీత విభావరి

చిక్కడపల్లి, డిసెంబరు 25 ప్రభాతవార్త: గాయత్రీ యతీంద్ర కళాపీఠం ఆధ్వర్యంలో ధనుర్మాసోత్సవం సందర్భంగా సినీ, భక్తి సంగీత విభావరి కార్యక్రమాన్ని 26న చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత్రి ముత్తీవి రాజ్య లక్ష్మి, అధ్యక్షుడు ముత్తీవి శ్రీరామాచార్యులు వివరించారు

## బిజెపి హయాంలోనే దేశం అన్ని రంగాలలోను అభివృద్ధి


ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న లతమా ఫౌండేషన్ అధ్యక్షురాలు కోమపాల మాధవి లత,మీర్‌చౌక్ సిఐ రవీందర్,బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ

చార్మినార్,డిసెంబరు 25 ప్రభాతవార్త : బిజెపి హయాంలోనే దేశం అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించిందని గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు పాండు యాదవ్ అన్నారు. భారత రత్న మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి జన్మ దినం సందర్భంగా సోమవారం చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం దారుషిఫా మైదానంలో తెలంగాణ బిజెపి మెడికల్ సెల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది.. లతమా ఫౌండేషన్ అధ్యక్షురాలు కోమపాల మాధవి లత మాట్లాడుతూ పాతబస్తీలో మరిన్ని వైద్య శిబిరాలను నిర్వహించనున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్ సిఐ రవీందర్,సీనియర్ బిజెపి నాయకులు టి.ఉమా మహేంద్ర,మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ, విరుంచి ఆసుపత్రి వైద్య,సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్‌తో నిరు పేదలకు లబ్ది : ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

**సైదాబాద్, డిసెంబరు 25 ప్రభాతవార్త:** సిఎం రిలీఫ్ ఫండ్‌తో ఎంతో మంది పేదలకు లబ్ది చేకూరుతుందని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. లింగోజిగూడ డివిజన్‌కు చెందిన నాగేశ్వరరావు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చేరి చికిత్స చేయించుకున్నారు. అయితే ఆసుపత్రినుంచి డిశ్చార్జ్ అయిన కొద్దిరోజుల తర్వాత ఆయన మృతి చెందారు. నాగేశ్వర రావు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి తమ ఆర్థిక పరిస్థితిని వివరించడంతో వారిచేత సిఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయించారు. సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరయిన రూ.2లక్షల చెక్కును ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త మధుసాగర్, డివిజన్ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు తిలక్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయం : అరుణ



వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కొత్తకాపు అరుణ, సుభాష్ చందర్జీ

**సైదాబాద్, డిసెంబరు 25 ప్రభాతవార్త:** మాజీ ప్రధాన మంత్రి దివంగత అటల్ బిహారి వాజ్‌పేయి దేశ ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడిగా నిలిచి పోయారని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీలు అన్నారు. వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని సైదాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత వాజ్‌పేయి తన జీవితాంతం పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, నవీన్, కోళ్లగోపి తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయాంజాల్ బిజెపి ఆధ్వర్యంలో వాజ్‌పేయి జయంతి వేడుకలు



వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బోసుపల్లి ప్రతాప్ తదితరులు

**తుర్కయాంజాల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా తుర్కయంజాల్ శాఖ బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ విచ్చేసి వాజ్‌పాయ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు బచ్చిగళ్ళ రమేష్, నాయకులు కొంద్రు పురుషోత్తం, నాయని సంజీవరెడ్డి, వడ్డేమోని అజయ్ గౌడ్, మారగౌని సునీత, పలుస స్వప్న, మల్లెల రమేష్, మేతరి యాదగిరి, నెట్టు శివ తదితరులు పాల్గొన్నారు.

## రేవు నరసింహా ఆధ్వర్యంలో మహాపడిపూజ

**ఉప్పల్, డిసెంబరు 25 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లో రేవు నరసింహా గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు అయ్యప్ప స్వాములు పాల్గొని పూజలు నిర్వహించారు. అయ్యప్ప నామ స్మరణలో ఈ ప్రాంతం మారుమ్రోగింది. అనంతరం అన్నదానం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు రేవు మల్లేష్, పరందామ, నగేష్, గణేష్‌యాదవ్, శ్యామ్ శంకర్, సతీష్, రేవు శివమణి, స్వామి కన్నెస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 4వ తేదీనుండి బ్యాడ్మింటన్ పోటీలు

**మలక్‌పేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** రంగారెడ్డిబ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుజుజల సుధాకర్‌రెడ్డి మెమోరియల్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ చాంఫియన్ షిప్ -2024 పోటీలు జనవరి 4వ తేదీనుండి 7వ తేదీవరకు నిర్వహించనున్నట్లు రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కరెడ్ల శ్రీనివాసరావు పేర్కొన్నారు. దిల్‌సుక్‌నగర్‌లోని కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఎన్‌రెడ్డినగర్‌లోని సుధాకర్‌రెడ్డి బ్యాడ్మింటన్‌అకాడమీలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్ విభాగాలలో పోటీ లు నిర్వహిస్తున్నట్లు, ఆసక్తిగల క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9866014607లో సంప్రదిం చాలని కోరారు.

## వైఎస్ షర్మిలతో మహిళా కోఆర్డినేటర్ కల్పన గాయత్రి బేటి

**ఉప్పల్, డిసెంబరు 25 ప్రభాతవార్త :** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా నగరంలోని వైఎస్ఆర్ చర్చిలో వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కుటుంబ సభ్యులను సోమవారం గ్రేటర్ వైఎస్ఆర్‌టిపి మహిళా కోఆర్డినేటర్ కల్పన గాయత్రి బేటి అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రైస్తవులు ఆనందోత్సవాలతో క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్నారని తెలిపారు. క్రీస్తు బోధనలు శాంతి, ప్రేమ, సహనానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమానికి వైఎస్ఆర్‌టిపి తగు చేయూత అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్‌టిపి నేతలు పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో అయ్యప్ప మహాపడి పూజ

**రామంతాపూర్, డిసెంబరు 25 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లో అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రామంతాపూర్ శ్రీనగర్ కాలనీ, సాయికృష్ణకాలనీలో చంబు హనిక కన్నె స్వామి ఆధ్వ ర్యంలో మహా పడి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమా నికి మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్న నాగేశ్వర్‌రావు ముఖ్య అతిధిగా పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ భక్తి శ్రద్దలతో అయ్యప్ప మహాపడిపూజలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అయ్యప్ప భక్తులకు తగు చేయూత అందిస్తున్నామన్నారు.

## శాంతినికేతన్ పాఠశాలలో ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు



దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

**వనస్థలిపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గౌతమినగర్ శాంతినికేతన్ (మానసిక వికలాంగుల) పాఠశాలలో దివ్యాంగులకు స్వీట్స్, ఫలాలను డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షులు కొంతం నవ కిషోర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్‌రావులు అందించారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ దేశానికి కొత్త దశ,దిశ అందించిన మహోన్నత వ్యక్తి వాజ్‌పేయి అని కొనియాడారు. దేశం, ప్రజలకోసం పని చేసిన వాజ్‌పేయి సేవలు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలీశ్వర్, పార్టీ నాయకు లు శంకరయ్యగౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీధర్‌రావు, శరత్‌కుమార్, పవన్‌కుమార్ రెడ్డి, జైపాల్‌రెడ్డి, రవిశంకర్, పిట్ట శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోదరభావంతో శాంతియుతంగా ప్రజలు జీవించాలి : పాస్టర్ తిమోతి



రాక్ చర్చిలో వేడుకలు నిర్వహిస్తున్న పాస్టర్ తిమోతి తదితరులు



వేడుకలు నిర్వహిస్తున్న పాస్టర్ ప్రభుచరణ్, ఇమ్మాన్యూయేల్ తదితరులు

**మలక్‌పేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** ప్రజలు సోదరభావంతో శాంతియుతంగా జీవించాలని అస్మాన్‌ఘడ్ రాక్ చర్చి పాస్టర్ తిమోతి పేర్కొన్నారు. తిమోతి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేసి పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పాస్టర్ తిమోతి మాట్లాడుతూ ప్రేమ, కరుణ ద్వారా యేసు మానవాళిలో ఆనందాన్ని నింపాడని అన్నారు.

**క్రిస్టియన్ లైఫ్ సెంటర్‌లో...** మూసారాంబాగ్ క్రిస్టియన్ లైఫ్ సెంటర్ చర్చిలో చర్చి ఫౌండర్ ప్రభుచరణ్, పాస్టర్ వన్య ఇమ్మాన్యుయేల్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేసు జీవితం మానవాళికి ఆదర్శమన్నారు. అదేవిధంగా భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు.

## యేసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శం : బెతానియా చర్చి పాస్టర్ సామ్యూల్ బాబు




క్రిస్మస్ వేడకలను నిర్వహిస్తున్న పాస్టర్ సామ్యూల్ బాబు తదితరులు

**మలక్‌పేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** యేసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శనీయమని బెతానియా బాప్టిస్టు చర్చి పాస్టర్ సామ్యూల్ బాబు పేర్కొన్నారు. మూసారాంబాగ్ కృష్ణతులసినగర్‌లోని బెతానియా బాప్టిస్టు చర్చి పాస్టర్ సామ్యూల్ బాబు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ, కరుణద్వారా మానవాళి జీవితంలో ఆనందం, సంతోషం నింపిన యేసు జీవితం సదా అనుసరణీయమన్నారు.యేసు బోధనలు మంచి నడవడిక గురించి తెలియజేస్తామన్నారు. అదే విధంగా చర్చిలో పలు భక్తిగీతాలను ఆలపించి పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్దలతో దైవ ప్రార్థనలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీలాడోరతి బైరపోగు, రేచల్, సుధీర్, ప్రియాంక, సునీల్, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## దిల్‌సుక్‌నగర్ బాప్టిస్ట్ చర్చిలో వైభవంగా క్రిస్మస్ వేడుకలు : వి.ఎస్. ఇజ్రాయిల్



క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్న ఇజ్రాయిల్, డాక్టర్ ఎస్‌డి కుమార్

**మలక్‌పేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** దిల్‌సుక్‌నగర్ బాప్టిస్ట్ చర్చిలో చర్చి అధ్యక్షుడు వి.ఎస్.ఇజ్రాయిల్ అధ్యక్షతన క్రిస్మస్ వేడుకలు వైభవంగా నిర్వహించారు. చర్చిలో పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి భక్తి శ్రద్దలతో దైవ ప్రార్థనలు నిర్వహించారు. అదేవిధంగా పలు భక్తిగీతాలను ఆలపించడంతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా రెవరెండ్ డాక్టర్ ఎస్‌డి కుమార్, పాస్టర బోడ సాల్మన్, ఎం.కరుణ ఇందర్జీ, వి.ఎస్.ఇజ్రాయిల్ తదితరులు మాట్లాడుతూ యేసు బోదనలు ప్రజలకు ప్రజలకు మార్గదర్శకమన్నారు. శాంతి, కరుణ, సహనం, ప్రేమ విలువలను యేసు ప్రపంచానికి చాటారని పేర్కొన్నారు. సర్వ మానవాళి సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రజలు సత్యమార్గాన్ని అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఇజ్రాయిల్, జోసఫ్ సంగీతరావులతోపాటు చర్చి నిర్మాణ సభ్యులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్‌రెడ్డినగర్ ఎస్‌కెడినగర్ లూథరన్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



క్రిస్మస్ వేడుకల సందర్భంగా ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**వనస్థలిపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్‌లోని శ్రీ కృష్ణ దేవరాయనగర్‌లోవున్న లుథరన్ చర్చిలో క్రిస్మస్ పండుగ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, ఆ యేసు క్రీస్తు కృప ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. అనంతరం పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, అనిల్ చౌదరి, రాఘవేంద్రరావు, న్యూటన్, చర్చి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, దైవ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు



ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న బిజెపి నేతలు



వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న గోనె శ్రీకాంత్ తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 25 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మాజీప్రధాని స్వర్గీయ వాజ్‌పేయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామంతాపూర్‌లో బిజెపి డివిజన్ అధ్యక్షుడు రెడ్డిగారి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పలువురు బిజెపి నేతలు పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నేతలు గొరిగె కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, రావుల బాలకృష్ణగౌడ్, జిల్లా అర్బన్ అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి, ఏసూరి యాదగిరి, వర్కల రాజేందర్‌గౌడ్, ఎం.పద్మ, దువ్వాల రమేష్‌లు మాట్లాడుతూ వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

**చిలుకానగర్‌లో...** చిలుకానగర్‌లో బిజెపి డివిజన్ అధ్యక్షుడు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి, సంఘ సంస్కర్త మదన్ మోహన్ మాలవ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిలుకానగర్‌చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ దేశం, ప్రజలకోసం పనిచేసిన వాజ్‌పేయి సేవలు ఆదర్శనీయమన్నారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బిజెపి నేతలు దప్పు దత్తసాయి, పి.యాదగిరి, పుప్పాల వెంకటేశ్వర్లు, ఎం.శ్రీనివాస్, కె.నరసింహా, తిరుపతి, సుధాకర్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాసాచారి, కాసుల రామకృష్ణగౌడ్, లక్ష్మణ్, ప్రదీప్, అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

**రామంతాపూర్‌లో...** రామంతాపూర్‌లో మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శులు సంకూరి కుమారస్వామి, నారాయణదాసు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు ఎం.జగదీష్, కె.కృష్ణమూర్తి, పి.వెంకటేశ్వర్, వెంపటి శ్రీనివాస్, దయానందరెడ్డి, ఉపేందర్‌యాదవ్, అంజయ్య, తుమ్మలి రవి, సుధాకర్‌చారి, శ్రీనివాస్, మల్లేష్, వెంపటి రామరాజు తదితరులు పాల్గొని వాజ్‌పేయి చిత్రపటానికి పూలలలు వేసి నివాళులర్పించారు. దేశానికి మాజీ ప్రధాని వాజ్‌పేయి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతుల పాల్గొన్నారు.

## నాచారం, మల్లాపూర్ డివిజన్లలో చర్చిలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



హనుమాన్‌నగర్‌లో క్రిస్మస్ కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

**నాచారం, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** నాచారం, మల్లాపూర్ డివిజన్ల పరిధిలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న చర్చిలల్లో క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలను నిర్వహించారు. క్రైస్తవులు ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హనుమాన్‌నగర్‌లోని ఆఫ్ హెవెన్ ప్రేయర్ మినిస్ట్రీస్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసి పలువురికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ విలియం, ఎస్తేరు రాణి, గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన సిపిఐ ఆవిష్కరణ వేడుకలు

**తుర్కయాంజాల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** దేశ స్వాతంత్రంలో ముందుండి పోరాటం చేసి బ్రిటిష్ ముష్కరులను దేశం నుండి తరిమికొట్టడంలో ప్రముఖ పాత్ర వహించింది భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ). అంతేకాకుండా తెలంగాణ రైతన్న సాయుధ పోరాటాన్ని నడిపించి పెత్తందారు వ్యవస్థల నుండి తెలంగాణ విముక్తికై పోరాటం చేసిన ఏకైక పార్టీ సిపిఐ తెలంగాణలో ప్రత్యేక రాష్ట్రం కోసం పార్లమెంటులో మొట్టమొదటిగా ప్రస్తావించి తెలంగాణ రాష్ట్రం సాధించడంలో ప్రముఖపాత్ర వహించింది. నేడు రాష్ట్రంలో అనేక పోరాటాలు చేస్తున్న పార్టీ సిపిఐ. ఈ సందర్భంగా నేడు 97 వసంతాలు పూర్తి చేసుకొని 98వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన సిపిఐ ఆవిష్కరణ వేడుకలు జరుపుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తుర్కయంజాల్ చౌరస్తాలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పిశివకుమార్ పేర్కొన్నారు.

## ఉప్పల్ సర్కిల్‌లో క్రిస్మస్ వేడుకలు



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డిలు



చిలుకానగర్‌లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 25 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఉప్పల్, రామంతాపూర్, చిలుకానగర్, హబ్సిగూడ పరిధిలోని పలు ప్రాంతాల్లో చర్చిలలో క్రిస్టియన్లు సంబరాలు చేసుకున్నారు. రామంతాపూర్ లూర్డుమాత చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డిలు ముఖ్య అతిధిగా పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. క్రీస్తు బోధనలు దేశానికి ఆదర్శనీయంగా నిలుస్తాయన్నారు. ప్రభుత్వం క్రిస్టియన్లకు తగు చేయూత అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ అసోసియేషన్ ప్రతినిధులు బీర్వేలా ఏజి చర్చి సీనియర్ పాస్టర్ జి.కె.బాబు, చిన్నారావు, అసోసియేషన్ పాస్టర్ జి.ప్రభాకర్, పలువురు క్రిస్టియన్ అసోసియేషన్ ప్రతినిధులు, బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

**చిలుకానగర్‌లో...** చిలుకానగర్ డివిజన్‌లో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పలు ప్రాంతాల్లోని చర్చిలలో స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీత మాట్లాడుతూ గత తెలంగాణ ప్రభుత్వం క్రిస్టియన్ మైనార్టీలకు తగు చేయూత అందించిందన్నారు. క్రిస్టియన్లకు బిఆర్ఎస్ ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్లర్ జి.కె.బాబు, పాస్టర్ ప్రభాకర్, ఆనంద్, బిఆర్ఎస్ నేతలు రత్నం, కొండల్‌రెడ్డి, కె.జగన్, రామానుజం, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పల్ డిఎస్ఎల్ మాల్‌లో...** ఉప్పల్ పారిశ్రామికవాడలోని డిఎస్ఎల్ షాపింగ్ మాల్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిఎస్ఎల్ సంస్థ నిర్వహకులు మనోజర్ అగర్వాల్ ముఖ్య అతిధిగా హజరై పలువురికి క్రిస్మస్ కానుకలు అందజేశారు. క్రిస్మస్ సందర్భంగా వివిధ అలంకరణలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌మాల్ నిర్వహకులు రవీందర్‌రెడ్డి పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని వాజ్‌పేయి సేవలు మరువలేనివి : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి



వాజ్‌పేయి చిత్రపటానికి నివాలులర్పిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి తదితరులు

**మలక్‌పేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** దివంగత మాజీ ప్రధాని వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు మరువలేనివని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని మూసారాంబాగ్‌లోని బిజెపి కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా జిహెచ్ఎంసి సానిటేషన్ సిబ్బందికి స్వెట్టర్లు, మఫ్లర్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి కొత్త దశ,దిశ అందించిన మహోన్నత వ్యక్తి వాజ్‌పేయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, నాయకులు సందడి సురేందర్‌రెడ్డి, సుభాష్‌చందర్‌జీ, కొత్తకాపు రవీందర్‌రెడ్డి, గౌర దేవేందర్, సురేందర్, కొప్పుల దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



అయ్యప్ప స్వామి మహాపడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నాచారం, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** నాచారం రాఘవేంద్రనగర్‌లలో నిర్వహించిన అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మాడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో లక్ష్మణ్, శ్రీకాంత్, హరిష్, కట్టబుచ్చన్న గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## క్రిస్టమస్ పండుగ సందర్భంగా బట్టల పంపిణీ



బట్టలు పంపిణీ చేస్తున్న దేవానంద్‌రాజశ్రీ

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్‌లో సెయింట్ మాథ్యూస్ ఫుల్ గోస్పెల్ మినిస్ట్రీస్ చర్చిలో సోమవారం క్రిస్మస్ వేడుకలు చర్చ్ సంఘ కాపరి రెవరెండ్ ఎం.దేవానంద్‌రాజశ్రీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా సుమారు 40 మందికి బట్టలను పంపిణీ చేశారు. అదేవిధంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి ప్రజలకు కేకును పంపిణీ చేశారు. క్రీస్తును స్మరిస్తూ ఈ సందర్భంగా చర్చిలో అనేక క్రీస్తు బోధనలను చేశారు. క్రీస్తును కొలుస్తూ పాటలను, భక్తి గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ప్రసాద్ ప్రసన్న, ప్రధానకార్యదర్శి సువర్ణప్రసాద్, కవిత, అనిల్‌కుమార్, పల్లవి, ప్రశాంత్‌కుమార్, మోహన్‌గ్రేసి, రాహేలమ్మ, సువార్తరాణి, జయలక్ష్మి, ప్రసన్నపాల్ తదితరులు పాల్గొని దైవ సందేశాన్ని అందించారు.